

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 19 జనవరి 2026 7 పేజీలు


# పుర పోరు "షురూ"




**సూర్య, భీమ్‌గల్**

**భీమ్‌గల్ పట్టణంలో ఎన్నికల కోలాహలం మొదలైంది.నిన్న వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావాహులు పార్టీల టికెట్లు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అవసరమైతే ఈ దఫా ఎన్నికల్లో ఎలాగైనా పోటీ చేయాలన్న దృడ సంకల్పంతో ఉన్న నాయకులు ఇతర పార్టీలోకి మారైన సరే టికెట్లు సాధించి పోటీ చేసేందుకు ప్రయత్నాలు మమ్మరం చేస్తున్నారని పట్టణంలో చర్చ జరుగుతోంది.**



**- గెలుపు గుర్రాల వేట షురూ.....**

పురపాలక ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి.గెలుపు గుర్రాలను బరిలో దించాలని వ్యూహరచన చేస్తున్నాయి.మెజారిటీ కౌన్సిలర్ల స్థానాలు గెలిచి మున్సిపాలిటీ లో పాగా వేసేలా వ్యూహం పన్నుతున్నాయి.దీనిలో భాగంగానే వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు కాగానే వివిధ పార్టీల నాయకులు ఎన్నికల సన్నాహక సదస్సుకు నిర్వహిస్తున్నారు.దానిలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ ముందస్తుగానే రిజర్వేషన్ల ప్రకటనకు ముందే ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల వారిగా ఆశావహుల పేర్లు సేకరించారు. కానీ నిన్న వార్డుల వారిగా రిజర్వేషన్లు మారడంతో ప్రస్తుత రిజర్వేషన్ ప్రకారం ఎవరు ఏ వార్డులో గెలుస్తారో సర్వే నిర్వహిస్తున్నారు.గత ఎన్నికలో 12 స్థానాలకు 12 స్థానాలు గెలిచినట్లు ఈసారి కూడా గెలవాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. దానిలో భాగంగానే గెలుపు గుర్రాలకు టికెట్లు దక్కుతాయని ,టికెట్లు రాని వారు అధైర్యపడవద్దనీ ఆశావహులకు సూచించినట్లు తెలిసింది.ఇక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలిచి మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలని, (మిగతా 2లో)

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ లక్ష్యం

**- కామారెడ్డి డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్**

**- జిల్లాలో అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం**

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**

2లో

**సూర్య నిజాంసాగర్**



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**- నిజామాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం**

**- గూపన్ పల్లి, ముబారక్ నగర్ డివిజన్లో రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

### విద్యా వ్యవస్థ బలోపేతమే

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ అన్నారు.కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన ఆది వారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లా డుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని షబ్బీర్ అలీ మాట్లాడుతూ. గత పదేళ్ల పాలనపై విమర్శలు (మిగతా 2లో)





# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ లక్ష్యం

**సూర్య నిజాంసాగర్**

త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే అన్నారు. ఆదివారం బిచ్కుంద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మార్కెట్ యార్డులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం అధికారికంగా బలపరిచిన చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని స్పష్టం చేశారు. పార్టీ కోసం నిజాయితీగా శ్రమించిన ప్రతి కార్యకర్తను తప్పకుండా గుర్తించి, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో ఇచ్చే నామినేటెడ్ పోస్టుల్లోనూ పార్టీ కోసం పనిచేసిన వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీలో ఎవరికీ అన్యాయం జరగకుండా, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా తాను పూర్తి బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ ప్రక్రియ మొత్తం జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, స్థానిక ఇన్‌చార్జిల సమన్వయంతో కలుపుకొని పోయి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ,వ్యక్తిగత అభిప్రాయాలు, అంతర్గత భేదాభిప్రాయాలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరూ కలసికట్టుగా ఒక్కటిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల ఐక్యతే కాంగ్రెస్ బలమని, ఆ ఐక్యతతోనే మున్సిపల్ల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలను గెలిపించి, ఆ విజయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు బహుమతిగా అందించాలనే సంకల్పంతో పని చేయాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.పార్టీ ఐక్యతే లక్ష్యం కాంగ్రెస్ విజయమే ధ్యేయం అనే నినాదంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజ ామాబాద్ కార్పొరేషన్ లోని గూపాన్ పల్లి డివిజన్లో కోటి రూపాయల పనులకు, ముబారక్ నగర్ డివిజన్ మరో కోటి రూపాయల అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. గూపనపల్లి డివిజన్లో సీసీ రోడ్లకు, కల్వర్టులకు, డ్రైనేజీలకు కలిపి కోటి రూపాయలు నిధులతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గంగస్థాన్ ఫేజ్ 2 లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూపన్ పల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల హామీ ఇచ్చారు. మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిని గ్రామస్తులు సేకరించి, ఇస్తే వెంటనే నిర్మాణం కోసం పనులు చేపడతామని అన్నారు. గంగస్థాన్ ఫేజ్ 2 లో రోడ్లు డ్రైనేజీలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేపట్టామని అన్నారు. గుపన్ పల్లి డివిజన్ కి ఇప్పటివరకు 6 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం గుపన్ పల్లి ని మర్చిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో గుపన్ పల్లి కి 6 కోట్ల నిధులు అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి అందుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం ముబారక్ నగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన కోటి రూపాయలు నిధులతో డ్రైనేజీ సిసి రోడ్లు కల్వర్టులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా లక్ష్మీ ప్రియ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావే శానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లా డుతూ.. ముబారక్ నగర్ డివిజన్ కి ఇప్పటి వరకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేసి వివిధ రకాల పనులు చేపట్టమని అన్నారు. ప్రస్తుతం కోటి రూపాయలతో ముబారక్ నగర్ లోని లక్ష్మీ ప్రియ నగర్, జనప్రియ నగర్,వివిధ కాలనీలలో సీసీ రోడ్లు కల్వర్టులు డ్రైనేజీ కొరకు కోటి రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముబారక్ నగర్ డివిజన్లో అభివృద్ధి పథంలో నడిపించడమే నా ధ్యేయమని అన్నారు. త్వరలో నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు వస్తున్నాయని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, నిజామాబాద్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థు లను గెలిపిస్తే అభివృద్ధి అవుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. సిడిపి నిధులతో 10 లక్షల రూపాయలతో మహిళా భవనం కట్టిస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ కూడా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎడ్యుకేషన్ కు ఎక్కువ నిదులు ఇచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ చుట్టూ రింగ్ రోడ్ కు ప్రతిపాదనలు పంపించామని అన్నారు. నిజామా బాద్ కార్పొరేషన్ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, యూత్ నాయకులు నరేష్, గుపన్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ ముబారక్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిరం జీవి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మా జీ సర్పంచ్ హనుమండ్లు, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, లక్ష్మీ ప్రియ నగ ర్ కాలనీ అధ్యక్షులు రవి నాయక్ పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

గుప్పించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే ఉమ్మడి రాష్ట్రంలో రెండే రెండు డైరీ కాలేజీలు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి కామారెడ్డిలో కాగా, రెండోది తిరుపతిలో ఏర్పాటైందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళా శాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొ న్నారు. గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా రంగాన్ని ఉన్నత విద్యా సంస్థలను పూర్తిగా విస్మరించారని షబ్బీర్ అలీ విమర్శించారు. కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది నుంచే పీజీ కోర్సు ప్రారంభం డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీ గ్రాడ్యుయేషన్ కోర్సు తీసుకురావడానికి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు.రాబోయే విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు.మౌలిక సదు పాయాల కల్పనకళాశాల ఆవరణలో విద్యార్థు లకు, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా రూ. 35 లక్షలతో సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో కళాశాలను అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.పశుసంవర్ధక శాఖ పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా రంగాన్ని ఉన్నత విద్యా సంస్థలను పూర్తిగా విస్మరించారని షబ్బీర్ అలీ విమర్శించారు. కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో కళాశాలను అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ అలీతోపాటు మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్ యూ ఐ నాయకులు ఐరెనీ సందీప్ డైరీ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ విభాగాధిపతి ఉమాపతి కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుర పోరు "షురూ"

(మొదటి పేజి తరువాయి)

దానిలో భాగంగానే వార్డుల వారిగా సర్వే నిర్వహించి గెలుపు గుర్రాలకు టికెట్లు ఇవ్వనునట్లు సమాచారం.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సొంత మండలం కావడంతో నాయకులు ప్రతిష్టత్మకంగా తీసుకున్నట్లు వినిపిస్తుంది.దానిలో భాగంగానే నిన్న పట్టణ నాయకులతో జిల్లా డిసిసి అధ్యక్షుడు కటిపెల్లి నాగేష్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమావేశం నిర్వహించారు.ప్రతి వార్డు నుండి ముగ్గురు పేర్లు ఇవ్వాలని,సర్వే నిర్వహించి గెలిచే వారికే టిక్కెట్లు దక్కుతాయని టికెట్లు రాని వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు దక్కుతాయని ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించినట్లు తెలిసింది.భారతీయ జనతా పార్టీ కూడా పట్టణంలో గెలిచి తమ సత్తా చాటాలని చూస్తుంది.దానిలో భాగంగా వార్డు వారిగా సర్వే నిర్వహించి, టికెట్లు ఇవ్వనున్నట్లు తెలిసింది.

## సిద్ధిరామేశ్వరాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, పట్టణానికి చెందిన పద్మశాలి సంఘ గూడూరు పాండి సభ్యులు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘ కార్యాలయంలో సిద్ది రామేశ్వర ఆలయ చైర్మన్ తాటిపాముల లింబాద్రిని సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాండి అధ్యక్షులు గూడూరి వెంకట్ రాజం, గూడూరు శ్రీనివాస్,గంగయ్య,శ్రీకాంత్ కుర్రి రాజయ్య,కుర్రి వెంకట్, రాజయ్య,కుర్రి నవీన్, గూడూరు కిషన్ ప్రసాద్, పద్మనాభం,వెంకటి, రామచంద్రం,కుర్రి అనిల్ పాల్గొన్నారు

## ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు.

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ పాంగ్ర పరిధి లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో ఎన్టీ ఆర్ వర్ధంతి పురస్కరించుకొని అభిమాన సంఘం ఆధ్వర్యంలో రక్తధాన, వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీ ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. 20 మంది అభిమానులు రక్త ధానం చేయగా 350 మందికి వైద్యులు వివిధ పరీక్షలు చేసి అవం మైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన వారికి అన్న ప్రసాద వితరణ చేశారు. సంఘం అధ్యక్షుడు నర్సింహారావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు భూమారెడ్డి, లయన్స్ ప్రతినిధి సూర్యభాగవాన్, వీరేషం, గంగప్రసాద్, శ్రీకాంత్, తరుణ్, కోటేశ్వర్ రావు పాల్గొన్నారు.

## కందకుర్తి గోదావరి నది వద్ద భక్తుల సందడి

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదికి భక్తుల తాకిడి భారీగానే ఏర్పడింది. ఆదివారం పుష్య అమావాస్య కావడంతో భక్తులు గోదావరి నదికి భారీగా తరలివచ్చి గోదావరి నదిలో స్నానాలను ఆచరించడంతో గోదావరి నది పుష్కర ఘాట్లు భక్తులతో సందడిగా మారింది. భక్తులు నదిలో దీపాలను వదిలి పితృదేవతలకు తర్పణాలను చెల్లించుకున్నారు. నది ఒడ్డున శివాలయంలో పూజలను నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పుష్కర ఘాట్ల వద్ద మరియు ఆలయం వద్ద ఆలయ కమిటీ నిర్వాకులు ఏర్పాట్లను చేపట్టారు.భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**సూర్య మాక్లూర్**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ.. తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజుగా నిలిచిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి భరత్,వేములపల్లి మురళి,సాయిబాబా,చంద్రయ్యా,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యే చిత్ర పాఠాలకు పాలాభిషేకం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్థ ప్రాంతంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ల చిత్రపాటలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ మాట్లాడుతూ లింగంపేట్ మండల కేంద్రంలోని చారిత్ర కట్టడమైన నాగన్న మెట్ల బావికి



పూర్వవైభవం తెస్తూ అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం నుండి 2 కోట్ల రూపాయలను మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్,నిధులు విడుదలకు జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కా,టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావ్,జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోకుల్ సాయిరాం, వాహబ్, మోహిద్,నగేష్,భాస్కర్ గౌడ్,అట్టెం శ్రీనివాస్, సాయికుమార్,మణిగిరి నాగరాజు, సుప్పాల రాజు,మహేష్ గౌడ్,అర్షద్,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశలు ఆవిరౌ బాన్సువాడ మున్సిపల్ రాజకీయాల్లో రిజర్వేషన్ల కలకలం

**సూర్య బాన్సువాడ.**

బాన్సువాడ మున్సిపాలిటీలో రాబోయే ఎన్నికలు రాజకీయంగా ఆసక్తికరంగా మారాయి.మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ మహిళలకు రిజర్వ్ కావడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. ఎన్నాళ్లుగానో మున్సిపల్ ఎన్నికల కోసం ఆశగా ఎదురుచూసిన పలువురు నాయకులు,ఈసారి రిజర్వేషన్లు తమకు అనుకూలించకపోవడంతో తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.బాన్సువాడ మున్సిపాలిటీలో మొత్తం 19 వార్డులు ఉండగా,అనేక వార్డుల్లో పోటీ చేయాలని భావించిన ఆశావహులకు రిజర్వేషన్లు అడ్డు తగిలాయి. కొందరు తమ వార్డుల్లో బరిలోదిగేందుకు సిద్ధమవుతుండగా,ఆవార్డులు ఇతర వర్గాలకు లేదా మహిళలకు రిజర్వ్ కావడంతో వారి రాజకీయ ఆశలు ఒక్కసారిగా ఆవిరయ్యాయి.ఇక చైర్మన్ పదవి బీసీ మహిళలకు కేటాయించడంతో, ఇప్పటివరకు పురుష నాయకులు, ఇతర వర్గాల నేతలుగా భావించబడిన వారిలో అయోమయం నెలకొంది.తమకు అనుకూలంగా ఉండే మహిళా అభ్యర్థిని వెతకడం,లేదా కుటుంబ సభ్యుల ద్వారా రాజకీ యంగా ముందుకు రావాలా అనే ఆలోచన ల్లో కొందరు తలమునకలవుతున్నారు. రిజర్వేష న్లు అనుకూలించని వారు ఇప్పుడు పక్క వార్డుల వైపు దృష్టి మళ్లి స్తున్నారు.అయితే అక్కడ కూడా తగినంత బలం లేదని, స్థానికంగా అనుకూలమైన సామాజిక వర్గం లేకపోవడంతో మదనపడుతున్నా రు.అయినప్పటికీ కొందరు పక్క వార్డుల నుంచి పోటీ చేయడానికి రాజకీయ పావులు కదుపుతూ, లోపాయికారీ చర్చలుసాగిస్తున్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న పలువురు ఆశావహులు, పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు పట్టణంలో చర్చనడుస్తోం ది.ఎన్నికల నోటిఫి కేషన్ రాకముందే తాము బరిలో ఉంటామని ప్రచారాలు చేసుకున్న వారు ,ఇప్పుడు పరిస్థితి తమకు వ్యతిరేకంగా మారడం తో బెంబేలు పడుతున్నారు.మొత్తానికి బాన్సు వాడ మున్సిపల్ ఎన్నికలు రిజర్వేషన్ల కారణంగా ముందే వేడెక్కాయి. ఆశావహులఆశలు,లెక్కలు మారి పోవడంతో రాజకీయ వాతావరణం ఉత్కంఠగా మారింది. రానున్న రోజుల్లో ఏ వార్డులో ఎవరు బరిలో దిగుతారు, చైర్మన్ పీఠాన్ని ఎవరు అధిష్టిస్తారు అన్నది పట్టణ ప్రజల్లో ఆసక్తిని రేపుతోంది.

## ఘనంగా అయ్యలగుట్ట శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని రామన్న పేట అయ్యలగుట్ట శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ అమావాస్య ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 9:30 ని.ల నుండి చిన్న పల్లకి సేవ గ్రామంలోని శివాలయం నుండి అయ్యలగుట్టకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. తర్వాత అభిషేకం చేసిన పిదప భక్తుల దర్శనాలు ప్రారంభించారు. మధ్యాహ్నం 12 గంటలకు బలి కార్యక్రమము నిర్వహించి 12:30 నుండి అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యలగుట్ట చుట్టూ ఎడ్లబండ్లతో చిన్నశావ (సేవ) తిరిగే కార్యక్రమం చేశారు. రాత్రి 7:30 నుండి మహిళలు మంగళహారతులతో భజన కళాకారులచే పెద్దశావ(సేవ) సోమవారం ఉదయం 4:30 నిమిషాల వరకు పల్లకి శివాలయంలోకి ప్రవేశించింది. ఇట్టి ఉత్సవాలలో గ్రామస్తులు మండల నలుమూలల నుండి గ్రామాల ప్రజలు చిన్న పెద్దలు హాజరై ఆనందోత్సవాల మధ్య జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మురికి కాలువపై పిచ్చి మొక్కలను తొలగించిన సర్పంచ్

**- మన్నె వెంకటట్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**

మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో 3వ వార్డు 5వ వార్డుల్లో మురికి కలువ పరిసరాలలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను ఆదివారం గ్రామ సర్పంచ్ మన్నె వెంకట్, స్వయంగా ట్రాక్టర్ డోజర్ సహాయంతో తొలగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.



## బాల్కొండ ఉప సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక

**సూర్య బాల్కొండ**




బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో బాల్కొండ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్ నాలుగో వార్డ్ సభ్యులు ఫాజిల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో జలాల్పూర్ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి గారు వార్డ్ మెంబర్లు పిట్ల దయాకర్ పుల్లయ్య నవీన్ కుమార్ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్ నాయకులు యూనిస్ కుందారం శ్రీనివాస్ నల్లూరి హరికృష్ణ ప్రవీణ్ గౌడ్, మజార్ రియాజ్ సల్లావుద్దీన్ పద్మారావు వహాబ్ పిప్పర అశోక్ కుంట సంతోష్ గౌడ్ పిట్ల తేజ పిట్ల బిట్టు గోపుశన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిర్ అభివృద్ధికి విరాళం

**సూర్య-భిక్కనూర్**



పట్టణంలో విద్యా వికాసానికి కృషి చేస్తున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధి కొరకు రామా రెడ్డి మండలంలోని పోసాని పేట గ్రామానికి చెందిన ప్రముఖ దాత తంకర రాజయ్య లక్ష రూపాయల విరాళాన్ని ఆది వారం పాఠశాల ఆవరణలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దుతున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి తంకర రాజయ్య విరాళం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల అభి వృద్ధి, విద్యా కార్యక్రమాల విస్తరణ మరియు విద్యార్థుల అవసరాల కోసం ఈ విరాళాన్ని వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో విద్యారంగానికి సహకరిస్తున్న తంకర రాజయ్య సేవలను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల తరఫున తంకర రాజయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నంద రమేష్, తునికి వేణు, లింబాద్రి, గజ్జల బిక్షపతి, పురం రాజమౌళి, అతిమముల శ్రీధర్, లింగారెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి, వినోద్ గౌడ్, చంద్రశేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు భీంరావ్ తెలిపారు. ఎన్టీఆర్ చిత్రపటానిక పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షుడు భీంరావ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ టీడీపీకి మండలంలో పూర్వవైభం తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపీ మండల ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్ శర్మ,జెనరల్ సెక్రటరీ బండారి వెంకట్ రెడ్డి,కృష్ణ,నాన్యనాయక్, శేఖర్ నాయక్,రాములు,సాయిలు,సంగయ్య, భూమయ్య,జెగ్యనాయక్,రాజు,కాశీరాం,గోపాల్, కిషన్,బంగ్ల సాయిలు, తిరుపతి,తిరుమల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి చెప్పారు. ఆదివారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను సంబంధించి పంచాయతీరాజ్ అధికారులతో అంచనా వ్యాయం వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులైన మురికి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పంచాయతీరాజ్ సూపర్వైజర్ తాటిపాముల కిరణ్ కుమార్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పాల్గొన్నారు

## గృహ జ్యోతి పత్రాలను, పంపిణీ చేసిన అధికారులు

**సూర్య బాల్కొండ**



ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన గృహ జ్యోతి 200 యూనిట్ల సబ్సిడీ ఉచిత విద్యుత్తు అమలైన వారి పత్రాలను మరియు అగ్రికల్చర్ కు సంబంధించిన విద్యుత్తు పత్రాలను బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామ పంచాయతీ వద్ద పంపిణీ చేసిన విద్యుత్ అధికారులు ఎన్ గంగాధర్ లైన్మెన్, , విట్టల్ ఏఎల్ఎం తదితరులు విద్యుత్ అధికారులు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు గృహ జ్యోతి పత్రాలను అందజేశారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళులు

**సూర్య వేల్పూర్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అభిమానులు కొత్తపెల్లి ఎన్ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి రైతుల యొక్క అభిమానాన్ని చురగున్న వ్యక్తిగా ఎన్టీఆర్ ను తలుచుకున్నారు. ఎన్టీఆర్ గొప్ప నాయకుడని ప్రజల అభిమానం చురగొన్న వ్యక్తిగా ప్రజల్లో నిలిచిపోయాడని పార్టీ ఏదైనాప్పటికిని వ్యక్తి గుండెల్లో నిలిచిపోయాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం నర్సారెడ్డి, అభిమాన సంఘం నాయకులు మిట్టపల్లి మహిపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఏదిగినప్పుడే మహిళలకు తగిన న్యాయం

**- ఐకేపీ డైరీ ఆవిష్కరణలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) సంఘాల కృషి వెలకట్టలేనిది" అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు కొనియాడారు. ఐకేపీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గతంలో మహిళలు కేవలం గడప దాటడానికే ఇబ్బంది పడేవారని, కానీ ఇందిరమ్మ స్ఫూర్తితో వచ్చిన ఐకేపీ ద్వారా నేడు మహిళలు స్వయం ఉపాధితో



లక్షల రూపాయల టర్నోవర్ చేస్తున్నారని ఆయన గుర్తుచేశారు. మీరు కేవలం గృహిణులు కాదు, కుటుంబానికి వెన్నెముకగా నిలుస్తున్న ఆర్థిక యోధులు అని ఆయన ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి కట్టుబడి ఉందని, గతంలో ప్రకటించిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. పావలా వడ్డీ రుణాలు, మార్కెటింగ్ సౌకర్యాల కల్పనలో మహిళలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఐకేపీ సిబ్బంది గ్రామగ్రామాన తిరిగి మహిళలను సంఘటితం చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ డైరీ మరియు క్యాలెండర్ కేవలం తేదీల కోసం మాత్రమే కాకుండా, ఈ ఏడాదిలో ఐకేపీ సాధించబోయే విజయాలకు సూచికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. కామారెడ్డి తన సొంత గడ్డని, ఇక్కడి ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం ఎంతైనా కష్టపడతానని ఆయన ఉద్వేగంగా మాట్లాడారు. ఐకేపీ కార్యాలయాల భవన నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## కీర్తి శేషులు ప్రమోద్ కుమార్ స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నటువంటి ప్రమోద్ కుమార్ పిసి 1924 అక్టోబర్ 17న మరణించడం జరిగింది. ప్రమోద్ కుమార్ జ్ఞాపకార్థము పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ యువత ను ప్రోత్సహి ంచే కార్యక్రమం లో భాగంగా ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య, హాజరై హాజర్ కావడం జరిగింది. ముందుగా ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి , జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందిన మన సహచరుడు, కానిస్టేబుల్ ప్రమోద్ స్మృతికి అంకితంగా ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వ హించడం అత్యంత గర్వకారణం. దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రమోద్ త్యాగం మనందరికీ చిరస్మరణీయం. ఆయన సేవలు, ధైర్యసాహసాలు పోలీస్ విభాగానికి మాత్రమే కాదు , సమాజానికి ఆదర్శప్రాయం. ఈ టోర్నమెంట్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి , క్రమశిక్షణ , ఐక్యత పెంపొందడమే కాకుండా , దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగాలను




స్మరించుకునే అవకాశం లభిస్తుంది. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని పెంచి, సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయి. ఈ పోటీలలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడుతూ, ప్రమోద్ త్యాగానికి నిజమైన నివాళి అర్పించాలని కోరుకుంటున్నాను. ఈ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసి , అందరికీ స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ మధ్యకాలంలో మారుమూల గ్రామాలలో యువత డ్రగ్స్ ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువత కోసం క్రీడలను నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా లిసే నో టు డ్రగ్స్ , సే ఎస్ టు స్పోర్ట్సలి అనే నినాదం యువతకు తెలియజేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే గత వారం లో ప్రారంభమైన Arrive Alive కార్యక్రమం లో భాగంగా ప్రజల భద్రత రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలను, ప్రమాద నివారణ సూచనలు గురించి ప్రస్తావించటం జరిగింది. మన తోటి పౌరుల, కుటుంబ సభ్యుల భవిష్యత్తు శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని తగిన ప్రభుత్వం, పోలీసు వారు సూచించిన నియమాలు జాగ్రతలు పాటించాలి. జిల్లాలో 2020 , 2021 లో జరిగిన కోవిడ్ మరణాలకన్నా గత సంవత్సరం లో జరిగిన రోడ్డు ప్రమాద మృతులు ఎక్కువగా జరిగాయి. దయచేసి అందరూ గమనించాలి, రోడ్ భద్రతా నియమాలు పాటించేలా అవగాహనా కల్పించుకొని తాము, తమ కుటుంబ సభ్యులు, తోటి స్నేహితులు, తోటి ఉద్యోగులు, విద్యార్థులు, యువత కంకణం కట్టుకోవాలి. పోలీస్ శాఖ కూడా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా గట్టి చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులు , అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి , బోధన్ ఏసిపి శ్రీనివాస్ , జిల్లా ఫుట్బాల్ ప్రెసిడెంట్ మీర్ ఫారూఖ్ అలీ , జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీ పవన్ కుమార్ , జిల్లా రంజీ క్రికెట్ ప్లేయర్ అంకిత్ రెడ్డి , ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జావీద్ , జాయింట్ సెక్రెటరీ మసూద్ , కోచ్ నాగరాజు, టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, జిల్లాలోని సిఐలు , ఎస్సైలు, జిల్లా లోని ఫుట్బాల్ క్రీడాకారులు, వారి టీమ్ లు పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేసే
# అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కామారెడ్డి టౌన్**

రాబోయే మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముఖ్య గమనిక. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు, కామారెడ్డి మునిసిపాలిటీ



పరిధిలోని వివిధ వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలనుకునే ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు సమర్పించాల్సిన చోటు: కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (షబ్బీర్ అలీ గారి నివాసం). కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, పట్టణ కమిటీ సభ్యులకు మీ దరఖాస్తులను అందజేయాలి.: రేపటి నుండి మూడు రోజుల పాటు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయి. కావున, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా సేవ చేయాలనే తపన ఉన్న అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని కోరుతున్నాము.

## వాహనాల తనిఖీలో పట్టుబడ్డ దొంగలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలోని బస్సాపూర్ గ్రామ చౌరస్తాలో ఆదివారం వాహనాల తనిఖీలలో ద్విచక్ర వాహనంపై వచ్చి అనుమానస్పదంగా తిరుగుతున్న షేక్ ఇస్మాయిల్ అను వ్యక్తిని బాల్కొండ ఎస్ఐ శైలేందర్ అదుపులోకి తీసుకుని విచారించగా వాహనాలను దొంగలించినట్లు ఒప్పుకున్నాడని ఆర్మూర్ రూరల్ సిఐ జాన్ రెడ్డి తెలిపాడు. మండల కేంద్రమైన బాల్కొండ పోలీసు స్టేషన్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. కోటగిరి మండలంలోని జన్నేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ ఆర్మూర్ లో దొంగిలించిన ద్విచక్రవా హనంపై తిరుగుతుండగా పట్టుకు న్నామని, ఆర్మూర్ లో 3 బండ్లు మిస్సింగ్ అయినాయని పిఎస్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నామోదు చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. షేక్ ఇస్మాయిల్ కు అదే గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్ సహకరించిన ఇస్మాయిల్ తెలిపితే, ఎస్ఐ శైలేందర్ జన్నేపల్లి పోయి, 3 బండ్లను స్వాధీనం చేసుకుని ప్రదీప్ కుమార్ అదుపులోకి తీసుకుని బాల్కొండ పిఎస్ కు వచ్చి కేసు నా మోదు చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. ఈ బండ్లను తాకట్టు పెట్టుకున్న ఇద్దరిపై కేసు నామోదు చేశామని ఆయన వివరించాడు. ఈ విలేఖరుల సమావేశంలో బాల్కొం డ ఎస్ఐ శైలేందర్ పాల్గొన్నాడు.

## వివేకానంద యూత్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య-నవీపేట్**

మండల కేంద్రంలో గల వివేకానంద యూత్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించి యూత్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయితేజ, ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, సాయిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాకేష్ కోశాధికారిగా వెంకటేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సాయితేజ మాట్లాడుతూ. భారతదేశ చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పిన విశ్వగురువు స్వామి వివేకానందుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు యువతరం ఆయనను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్, ప్రవీణ్, గౌతమ్, ప్రణీత్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు పైపులైన్ వేయించిన సర్పంచ్

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజీలి గ్రామ స్మశాన వాటికకు సర్పంచ్ గోపు గోపి ఆదివారం పైపులైన్ వేయించడం జరిగింది. స్మశానవాటిక నిర్మాణం నుండి నీటి వసతి లేకపోవడంతో పైపులైన్ వేయించి నీటి వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అడేందర్, వార్డు మెంబర్లు సందీప్, సుమన్, అనిఫ్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం
## జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, శ్రీ కాలభైరవ స్వామి ఆలయ చైర్మన్ చింతల శంకర్ నేత, అడ్వకేట్ నాగమ్ సాయి బాబా, యువజన విభాగం జిల్లా ఇంచార్జ్ శ్రావణ్ కుమార్ గౌడ్, పద్మ శ్రీకాంత్, విద్య సాగర్, వినోద్ గౌడ్, సాయిబాబా, నాగం గోపి, సంజీవులు, శివ, పప్పు వెంకటేశం, తిరుపతి, అశోక్, బీసీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- కాలభైరవ స్వామి ట్రస్ట్ చైర్మన్ చింతల శంకర్ నేత**

**సూర్య ఎల్లారెడ్డి**



మాఘ అమావాస్య సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని మద్దికుంటలో వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలోవేద పండితుల ఆధ్వర్యంలో శనివారం కాలభైరవ స్వామి ట్రస్ట్ చైర్మన్ చింతల శంకర్ నేత ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనం తరం ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ కు రాష్ట్ర మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలభైరవ స్వామి టెంపుల్ చైర్మన్ చింతల శంకర్ నేత డైరెక్టర్ గంగరాజన్ గౌడ్, చేనేత పద్మ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కొండ రామ్మోహన్, రాంపల్లి బాలరాజ్, తదితరులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు

## బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి గుండెపోటుతో మృతి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో పనిచేసే అసిస్టెంట్ టెలికం లో టెక్నీషియన్ గా అవధూత విజయ్ కుమార్ విధులు నిర్వహించేవారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయిన అక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతని స్వగ్రామం నాగిరెడ్డిపేట్ మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామం లో సోమవారం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి నావంతు కృషి.....

**- కామారెడ్డికి త్రాగునీరు అందించిన ఘనత తనదే -ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**- ఎమ్మెల్యే ధ్యాస ప్రోటోకాల్‌పైనే.. నా ధ్యాస అభివృద్ధిపైనే**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గతంలోనే 120 కిలోమీటర్ల దూరం నుండి గోదావరి జలాలను తీసుకువచ్చానని తెలిపారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసి మళ్లీ కామారెడ్డికి నీటి కష్టాలు తెచ్చింది"అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు.ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో రూ. 1.35 కోట్లతో సీసీ రోడ్లు, పార్కు పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడారు. కామారెడ్డికి 25 ఏళ్ల వరకు నీటి కష్టాలు రాకుండా నేను ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు మంజూరు చేయించామని, దీనివల్ల రాబోయే 25 ఏళ్ల వరకు కామారెడ్డి పట్టణానికి తాగునీటి ఇబ్బందులు ఉండవని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ పేరు కోసం పనిచేయలేదని, ప్రజల కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గడిచిన రెండేళ్లుగా ఎమ్మెల్యే సహకారం కోసం వేచి చూశాను. కానీ ఆయనకు అభివృద్ధి కంటే ప్రోటోకాల్‌పైనే



ఎక్కువ ధ్యాస ఉందన్నారు. అభివృద్ధి జరుగుతున్న చోట 14 గ్రామాలపై విజిలెన్స్ విచారణకు ఫిర్యాదు చేయడం ఆయన వైఖరికి నిదర్శనం" అని మండిపడ్డారు.అధికారులు శంకుస్థాపనల కోసం సమయం అడిగితే మహారాష్ట్ర, ఢిల్లీలో ఉన్నానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఆయన నియోజకవర్గం కొడంగల్‌కు ఇచ్చే నిధుల్లో సగం అయినా కామారెడ్డికి ఇవ్వాలని కోరానని, దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కొడంగల్‌తో సమానంగా నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని షబ్బీర్ అలీ వెల్లడించారు. ఇందిరా గాంధీ స్టేడియం: రూ. 9 కోట్లతో ఆధునీకరణ.వార్డుల అభివృద్ధి: పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 50 లక్షల చొప్పున మొత్తం రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణం.15వ వార్డు: రూ. 1.35 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు. ఈరోజు ప్రారంభం ఇచ్చామని అన్నారు."ఇక్కడ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించారు, ప్రస్తుత సీఎంను మూడో స్థానంలో నిలిపారు. కానీ అభివృద్ధి మాత్రం ఆగదు. శిలాఫలకాలు వేయనివ్వకపోయినా, అడ్డంకులు సృష్టించినా కామారెడ్డిని అభివృద్ధి చేసి తీరుతా" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నిజామాబాద్ ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్నప్పటికీ, తన సొంత గడ్డ అయిన కామారెడ్డి అభివృద్ధి కోసం నిరంతరం తాపత్రయపడతానని షబ్బీర్ అలీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు కైలాష్ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ కారంగుల అశోక్ రెడ్డి, ఎన్ ఎస్ సి యు ఐ నాయకులు ఐరన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంజీ తండా సర్పంచ్

**సూర్య భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం ఎంజీ తాండ సర్పంచ్ దేగావత్ అమీనా, ఉప సర్పంచ్ గణేశ్ అలాగే 7గురు వార్డు సభ్యులు బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పల్లెలను మరింత అభివృద్ధి చేయాలని భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను చేపడుతుందని సర్పంచ్ లు బాధ్యతగా వ్యవహరించి గ్రామ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో 'గేమ్స్ కార్నివాల్ల ఆటల పండుగ

**సూర్య బాల్కొండ /ముప్కాల్**




ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల శారీరక ధృఢత్వం మరియు ఉల్లాసం కోసం జనవరి 19 నుండి 21 వరకు మూడు రోజుల పాటు ఘనంగా ఆటల పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల వయస్సు ఆసక్తిని బట్టి వివిధ రకాల పోటీలను ఏర్పాటు చేశారు పాఠశాల ప్రిన్సిపల్ కోటా ప్రవీణ్ వైస్ ప్రిన్సిపల్ చవాన్ రాజేందర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అవుట్‌డోర్ గేమ్స్ కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ మరియు క్రికెట్. టెన్నిస్ ఇండోర్ గేమ్స్: మేధస్సుకు పదును పెట్టే వివిధ రకాల ఇండోర్ క్రీడలు. చిన్నారుల కోసం నిర్వహిస్తున్నమంటూ ఒక ప్రకటనలో తెలిపారు.

## హున్సా గ్రామంలో రక్తదాన శిబిరం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని హున్సా గ్రామంలో 'జీవనదాన మహాకుంభ' కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జగద్గురు శ్రీమద్ రామానందాచార్య నరేంద్ర స్వామి మహారాజ్ శిష్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో సుమారు 100 నుంచి 120 మంది వరకు యువత, స్వచ్ఛంద సేవకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. హున్సా గ్రామ సర్పంచ్ మర్కల్ శివకుమార్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, రామ్ గంగానగర్ సర్పంచ్ సాయినాథ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మురిగె శంకర్, నాని, నిరీక్ష పాన్ కార్ రాజు, జిల్లా అధ్యక్షులు సాయినాథ్ కథలే, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుస్మిత బుచ్చల్వార్, మందర్న రాజు పటేల్, మాజీ జిల్లా అధ్యక్షులు జైరామ్ పటేల్ తదితరులు పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా తలసేమియా, క్యాన్సర్, కిడ్నీ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడవచ్చని నిర్వాహకులు ఈ సందర్భంగా వివరించారు. "మీరు జీవించండి -- ఇతరులను జీవింపజేయండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ శిబిరం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించిందని వారు తెలిపారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ అవగాహన సదస్సు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా తాడువాయి మండలం సంతాయపేటలోని భీమేశ్వర స్వామి ఆలయవరణంలో ఆదివారం ఉచిత న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, డాక్టర్ సి.హెచ్.వి.ఆర్.ఆర్. వరప్రసాద్ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి సూచనలతో ఈ ఉచిత న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు చేశారు. ఇద్దరు ప్యారాలీగల్ వాలంటీర్లను నియమించారు.ఈ ఉచిత న్యాయ సలహా కేంద్రంలో ప్యారాలీగల్ వాలంటీర్లు స్వప్న, నరసింహులు కలిసి అక్కడికి వచ్చిన భక్తులకు ఉచిత న్యాయ సలహాలు అందజేశారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాలు, ఉచిత న్యాయ సహాయం గురించి పాంప్లెట్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి స్వయంగా సందర్శించి, గుడి ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మాయా సురేష్ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు , ల్యాండ్ సిబ్బంది సాయి కృష్ణ , న్యాయవాదులు, తాడువాయి ఎస్.ఐ. సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో బంగారు పతకం గెలుచుకున్న విద్యార్థులు

**-ఏప్రిల్ ముంబైలో జాతీయస్థాయి పోటీలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా నుండి బి బి పేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు డాకురు నిక్షిత, కుమ్మరి ధనుష్ కుమార్ రాష్ట్రస్థాయిలో జరిగిన తెలంగాణ స్టేట్ సెలక్షన్స్ లో బంగారు పతకం సాధించగా ఏప్రిల్ నెలలో ముంబైలో జరగబోయే నేషనల్ లెవెల్ కి ఎంపికైనట్టు గ్రాండ్ మాస్టర్ మామిళ్ల రాజయ్య. కోచ్ కేకే స్వామి మరియు కోచ్ చింటూ తెలిపారు... ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులను పలువురు అభినందించారు.

## నేత్రపర్వంగా గంగ భవాని ఆలయ వార్షికోత్సవాలు

**సూర్య- బిక్కనూరు**



మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర గంగా భవాని ఆలయ 68వ వార్షికోత్సవం ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి కళ్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. గంగపుత్ర సంఘ మహిళలు స్వామివారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న చెరువులో గంగమ్మకు తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు గ్రామం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు గంగపుత్ర సంఘ అధ్యక్షుడు చంద్రి సత్యనారాయణ చెప్పారు. ఈ ఉత్సవాలలో గంగపుత్ర సంఘ సభ్యులతోపాటు, గ్రామ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**- కామారెడ్డి డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి చైతన్య కృష్ణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు సోమవారం సీజీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు విద్యుత్ డివిజనల్ అధికారి చైతన్య కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ బిల్లులు, మీటర్లు, సరఫరా లోపాలు, ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలను వినియోగదారులు ప్రత్యక్షంగా తెలియజేసి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు కామారెడ్డి టౌన్-3 సెక్షన్ ఆఫీస్,ఫైర్ స్టేషన్ పక్కన,సత్య గార్డెన్ రోడ్,ఈ వేదికనుకామారెడ్డి టౌన్-1, కామారెడ్డి టౌన్-2, కామారెడ్డి టౌన్-3, కామారెడ్డి రూరల్, తాడ్వాయి సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.కావున సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

## - బాకర్ ఫారంలో వర్ధంతి కార్యక్రమం

**సూర్య బోధన్**

నందమూరి తారక రామారావు ప్రజలకు ఎనలేని సేవలు అందించడంతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ను ఆదర్శ ంగా తీసుకుని ప్రతి ఒక్కరు ప్రజలకు చేతనైన కాడికి అందిస్తే మనము ప్రజల గుండెల్లో గూడు కట్టుకోవచ్చని సర్పంచ్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి రైతులకు పట్టేదారు పాస్బుక్కులను అందించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. ఆనాడు రైతులు భూముల రికార్డులు సక్రంగా లేక ఎన్నో



ఇబ్బందులకు గురయ్యారని ఎన్టీఆర్ తీసుకొచ్చిన మార్పులు సమాజానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన సేవలు ప్రపంచ ప్రజలే పొందిన ఎంతో గర్వమన్నారు. సినీ రంగంలో పేరు ప్రఖ్యాతలు గడిరచడంతోపాటు రాజకీయాల్లో అరగటం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఓ విప్లవాన్ని సృష్టించడం ఎంతో అభినందనీయమని ప్రజలు కొనియాడారు. కార్యక్రమానికి హాజరైన సర్పంచ్లకు, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అధికారులకు, మెరుగైన సేవలు అందిస్తున్న పంచాయతీ సిబ్బందికి పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారేగాం సర్పంచ్, బాకర్ ఫారం సర్పంచ్ కనకమెడల శ్రీనివాసరావు, చేతన నగర్ సర్పంచ్ సునీల్, బాకర్ ఫారం ఉపసర్పంచ్ సంతోష్, కారేగం మాజీ ఉపసర్పంచ్ శివరాజ్ పటేల్, గ్రామ వార్డు సభ్యులు సత్యనారాయణ, ఉత్తం, కనకమెడల బాబురావు, మున్నంగి పూర్ణచంద్రరావు, మున్నంగి వినోద్ బాబు, వీరేశం పటేల్, బంటు సాయిలు, నగేష్, యాదవరావు, సుశిత్, జాస్తి నరసింహారావు, నల్లూరి ప్రభాకర్ రావు, మల్లాది రాంబాబు, సుంకర దత్తు, విద్యుత్ శాఖ అధికారులు రాజేష్, కనకమెడల వేణుగోపాల రావు, కనకమెడల చంద్రశేఖర్, ఇనుకుర్తి శ్రీనివాసరావు, జాస్తి రాజారావు, నగేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో పుణ్యస్నానాలు

### - గంగమ్మ తల్లికి పూజలు చేసిన మనోహర్ రెడ్డి

**సూర్య నాగిరెడ్డి పేట్**



మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వెంకంపల్లి గ్రామ సమీపంలోని మంజీరా నదిలో శుక్రవారం అశేష ప్రజానీకం భక్తిశ్రద్ధలతో పుణ్య స్నానాలు ఆచరించారు. తెల్లవా రుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో నది ఘాట్లకు చేరుకుని పవిత్ర స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు గంగమ్మ తల్లికి విశేష పూజలు చేసి కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం, శుభఫలితాలు కలగాలని ప్రార్థించారు. మంజీరా నది పరిసర ప్రాంతాలు భక్తుల జయజయధ్వానాలతో మార్మోగు తూ ఆధ్యాత్మిక వాతావరణంతో ఉత్సవశోభను సంతరిం చుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి భక్తులతో కలిసి పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు వెంకంపల్లి సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి, బిల్డర్ వెంకట రమణ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌని అమావాస్య రోజున నదుల్లో పుణ్యస్నానం చేయడం విశేష ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి ఉందని, ఇటువంటి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కాగా, కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్థానికులు, గ్రామ పెద్దలు ముందస్తు ఏర్పాట్లు చేయడంతో కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

## ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సినీయర్ నాయకులు మాణిక్య రెడ్డి, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు భీంరావ్ తెలిపారు.ఎన్టీఆర్ చిత్రపటానిక పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భీంరావ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ టీడీపీకి మండలంలో పూర్వవైభం తెస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడిపీ మండల ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్ శర్మ,జెనరల్ సెక్రటరీ బండారి వెంకట్ రెడ్డి,కృష్ణ,నాన్యనాయక్, శేఖర్ నాయక్,రాములు,సాయిలు,సంగయ్య, భూమయ్య,జెగ్యనాయక్,రాజు,కాశీరాం,గోపాల్, కిషన్,బంగ్ల సాయిలు, తిరుపతి,తిరుమల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని కలిసిన ప్రధాన కార్యదర్శి రచ్చ మురళి

**సూర్య మాక్లూర్**



ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని ఆదివారం మాజీ ఎంపీ మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో పీఎస్ హెచ్ఎంఏ ప్రధాన కార్యదర్శి రచ్చ మురళి మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సుభాష్ రెడ్డి

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్పూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు వారికి సూర్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త సుభాష్ రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఇటీవల కన్ను ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో ఇస్తాను తీసుకుంటున్న బీం పేట గ్రామానికి చెందిన సుభాష్ రెడ్డి కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు అనంతరం దేవునిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్యం తో ఉన్నారని తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. లింగుపల్లి గ్రామానికి చెందిన బిక్నూర్ తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విష యాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పర్దిపెట్ గ్రామానికి చెందిన వెంకట్ రాజ్ గౌడ్ తండ్రి మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి సుభాష్ రెడ్డి తో పాటు నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి లు పరామర్శించారు. సుభాష్ రెడ్డి తో పాటు అనుచరులు జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీబిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, తూజాల్పూర్ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, బి బి పెట్, జనగామ గ్రామాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## పీడీఎఫ్ బియ్యం పట్టివేత

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ కాల్పోల్ గ్రామానికి చెందిన దేవవాత్ ప్రవీణ్ అక్రమంగా పీడీఎఫ్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలుసులు పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఎచ్వో సుస్మిత తెలిపారు. సిర్పూర్ శివారులో బియ్యంతో వెళ్తున్న వాహనాన్ని పట్టుకొని 35 క్వింటాల్లా బియ్యం జప్తు చేసినట్లు పేర్కొన్నారు. సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసామని చెప్పారు.

## మోర్తాడ్ ఆలయంలో అధ్యయనోత్సవాలు

**సూర్య మోర్తాడ్**



అత్యంత పురాతనమైన మోర్తాడ్ లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. వైష్ణవ ఆలయాల్లో ప్రతీ యేటా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా అధ్యయనోత్సవాలు నిర్వహించడం సాంప్రదాయం. తిరువాయిమొడి పాశురాలను మూడు రోజుల పాటు అనుసందిస్తారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ చార్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలలో అధ్యాపకుడు శిరశినహల్ శ్రీనివాస మూర్తి పాశురాలను అనుసందిస్తున్నారు. సోమవారం రాత్రి జరిగే పరమ పథోత్సవంతో అధ్యయనోత్సవాలు ముగిస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టిన సర్పంచ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని వివిధ కాలనీలో గత 20 రోజుల నుండి పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కౌడ రవి తెలిపారు.ఆదివారం గ్రామంలోని 4,5 వార్డ్ ల్లో మురికి కాలువలను శుభ్రం చేయించానన్నారు. 1,2,3 వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడం జరిగిందాన్నారు.మిగిత కాలనీల్లో మురికి కాలువ పనులు చేపట్టానున్నమ్మన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రవి కాలనీ వాసులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మీరంతా సహకరించాలని ఏ విధుల్లో త్రాగునీరు రాకున్నా,మురికి కాలువలు పేరుకుపోయిన,వీధి దీపాలు వెలగకపోయినా తమ దృష్టికి తీసుకురావా లన్నారు.పారిశుద్ధ్య కార్మికులు తీస్తున్న మురికి కాలువలను పాలకవర్గ సభ్యులు నేను దెగ్గరుండి పనులు చేయిస్తున్నామని పేర్కొన్నారు.నీళ్లు,మురికి కాలువలు,వీది దీపాల సమస్యలను ఎప్పటి కప్పుడు తనకు తెలియజే యాలని వార్డ్ సభ్యులకు అయన సూచించారు.వీరి వెంట 4 వ వార్డు సభ్యుడు సుప్పాల నరేష్,పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

## సిఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కు సన్మానం

**సూర్య రెంజల్**



స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో సిఆర్పిఎఫ్ లో కానిస్టేబుల్ గా నియమితులైన కిరణ్ ను ఉప సర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రానికి చెందిన గొల్ల కిరణ్ ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషనర్ సి ఆర్ పి ఎఫ్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందడంతో ఆయనను ఉపసర్పంచ్ దంపతులు పూలమాల శాలువతో ఘనంగా సన్మానం చేశారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందడమే లక్ష్యంగా కష్టపడి పొందటం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీకాంత్, శీను,రాజు,రమ్య, కృష్ణవేణి, పద్మ, సంతోష్, కాలనీవాసులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - సర్పంచ్ రెంజర్ల అనిల్

**సూర్య,బీర్కూర్**



ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ రేంజర్ల అనిల్ కుమార్ తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గవర్నమెంట్ స్కూలు, సొసైటీ, అంగన్వాడి పరిసరాలను ట్రాక్టర్ సహాయంతో శుభ్రపరిచారు. ఆయన వెంట వార్డు సభ్యులు అనిల్, అంజయ్య, బాలేష్ తదితరులు ఉన్నారు.

# నాగిరెడ్డిపేటలో మినీ స్టేడియంను మంజూరు చేయిస్తా

## - ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య , నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట మండలం కేంద్రంలో క్రీడాకారుల కోసం సరైన ఆటస్థలం లేనందున మినీ స్టేడియ ంను మంజూరు చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. ఆయన ఆదివారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నిరుడి రాజు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడు తూ. ఇప్పటికే ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి , తాడ్వాయి మండలాల్లో మినీ స్టేడియం లు మంజూరై నాయని, నాగిరెడ్డిపేట మండలానికి మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానన్నారు. మండల క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి కి ఎదగాలని ఆయన కోరారు.ఈ టోర్నమెంట్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 జట్లు పాల్గొన్నగా, టోర్నమెంట్లో తాండూర్ గ్రామానికి చెందిన జట్టు మొదటి స్థానం సాధించగా, ద్వితీయ స్థానంలో గోపాల్ పేట్ జట్టు నిలిచింది. మొదటి బహుమతి సాధించిన జట్టుకు రూ" 15,555,



నగదు షీల్డ్ ను, ద్వితీయ బహుమతి సాధించిన జట్టు కు రూ " 11,111 నగదు తో పాటు షీల్డ్ ను ఎమ్మెల్యే అందజేశారు.అబత్రీశ్రీ ఈ కార్యక్ర మంలో టోర్నమెంట్ నిర్వాహకుడు నిరుడి రాజు, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రా ంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, సర్పంచులు వంశీకృష్ణ గౌడ్, మన్నె వెంకట్, మురళి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకా గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు విట్టల్ రెడ్డి, రాం చంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిష్టయ్య ,సంజీవులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయ కులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.21 కోట్లు రూపాయలతో నాగిరెడ్డిపేట మండల అభివృద్ధికి 21 కోట్లు రూపాయలు మంజూరు.

నాగిరెడ్డిపేట మండల అభివృద్ధి కోసం 21 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. ఆయన ఆదివారం నాగిని పేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోచారం ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు 3 కోట్ల రూపాయలు, మాల్ తుమ్మెద వద్ద 20 వేల మెట్రిక్ టన్నుల గో దాం ఏర్పాటు కోసం 16 కోట్ల రూపాయలు, మంజీరా నదిలో మట్టి పూడిక, చెట్లు తొలగించేందుకు 2 కోట్ల రూపాయలు, త్రిలింగేశ్వర ఆలయం అభివృద్ధి కోసం 77 లక్షల మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో బస్టాండ్ మరమ్మతుల కోసం 33 లక్షల రూపాయలు మంజూరు కాగా, మరమ్మత్తు పనులు పూర్తయినట్లు, త్వరగా బస్టాండ్ ను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమ ంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రంజిత వెంకట్రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్ పోటీలు

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం నగరంలో పాలిటెక్నిక్ క్రీడ మైదాన ంలో క్రికెట్ మ్యాచ్ పోటీలు నిర్వహించారు. ప్రెస్ క్లబ్ క్రికెట్ మ్యాచ్ లో ఏ, బి, సి మూడు టీములుగా బరిలోకి నిలిచాయి. ఏ టీం కెప్టెన్ శివ ఠాకూర్, బి టీం కెప్టెన్ శ్యాంసుందర్, సి టీం కెప్టెన్ గా వంగరి శ్రీనివాస్ కెప్టెన్ గా ప్రాతినిధ్యం వహించారు.ఏ, బి, సి టీములను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ డ్రా పద్ధతి ద్వారా క్రికెట్ మ్యాచ్లను నిర్వహించారు. మొదటి క్రికెట్ మ్యాచ్ లో వంగరి శ్రీనివాస్ టీమ్ తో శ్యాంసుందర్ టీం తలపడగా మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్న శ్యాంసుందర్ టీం బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత



12 ఓవర్లో 134 పరుగులు చేసింది. అనంతరం వంగరి శ్రీనివాస్ టీం రెండవ బ్యాటింగ్ చేసి నాలుగు వికెట్లను కోల్పోయి 121 పరుగులు చేసింది. 14 రన్నులతో శ్యాంసుందర్ టీం ఈ మ్యాచ్ లో విజయం సాధించింది. అనంతరం రెండవ క్రికెట్ మ్యాచ్ వంగరి శ్రీనివాస్ జట్టు ఏ టీఎం కెప్టెన్ శివ ఠాకూర్ జట్టుతో రెండో మ్యాచ్ ఆరంభమయ్యింది. రెండవ క్రికెట్ మ్యాచ్ లో టాస్ ను గెలుచుకున్న ఏటీఎం కెప్టెన్ శివ ఠాకూర్ నిర్ణీత 12 ఓవర్లలో 139 పరుగులు చేసింది. అనంతరం రెండో మ్యాచ్లో బ్యాటింగ్ దిగిన వంగరి శ్రీనివాస్ జట్టు 12 ఓవర్లలో 89 పరుగులు మాత్రమే చేసింది. తద్వారా ఏ టీఎం జట్టు 52 తేడాతో గెలుపు సాధించి ఫైనల్ బరిలోకి వెళ్ళింది. ఇక చివరగా ఫైనల్ మ్యాచ్లో శివ ఠాకూర్ జట్టు శ్యాంసుందర్ జట్టుతో తలపడింది.. ఫైనల్ మ్యాచ్లో టాస్ గెలిచి మళ్లీ బ్యాటింగ్ ఎంచుకున్న శివ ఠాకూర్ (ఏ టీం ) నిర్ణీత 10 ఓవర్లలో 130 పరుగులు చేసింది. ఫైనల్ మ్యాచ్ రన్స్ చేదన మొదలుపెట్టిన శ్యాంసుందర్ (సి టీం) 80 రన్నులకే కుప్పకూలిపోయింది. ఫైనల్ మ్యాచ్లో శివ ఠాకూర్ ఏ టీఎం జట్టు 50 రన్స్ తేడాతో విజయంగా నిలిచింది.

# ప్రతి వార్డులో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత నాయకులు

## - రెండవ వార్డ్ లో జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ విస్తృతంగా పర్యటించి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిని ఆయన నేరుగా పరిశీలించారు.వార్డు ప్రజలతో ఎమ్మెల్యే మదన్ మోహన్ సన్నిహితంగా మాట్లాడి, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ సమస్యలను ప్రత్యక్షంగా ఎమ్మెల్యేకి వివరించగా, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రస్తావించిన చిన్నచిన్న



సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే అధికారులు నోట్ చేసుకునేలా ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల్లో తమ వార్డులో ఈ స్థాయిలో అభివృద్ధి ఎప్పుడూ జరగలేదని, కేవలం మదన్ మోహన్ ఎమ్మెల్యే అయ్యాకే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషిని ప్రజలు ప్రశంసించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అక్కడికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ ఏఈఈ పెండింగ్లో ఉన్న పనులు, ప్రజల సమస్యలను నమోదు చేసుకొని, వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ వార్డు అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సరస్వతీ శిశుమందిర్ అభివృద్ధికి విరాళం

**సూర్య-భిక్కనూర్**

పట్టణంలో విద్యా వికాసానికి కృషి చేస్తున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధి కొరకు రామా రెడ్డి మండలంలోని పోసాని పేట గ్రామానికి చెందిన ప్రముఖ దాత తంకర రాజయ్య లక్ష రూపాయల విరాళాన్ని ఆది వారం పాఠశాల ఆవరణలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులకు అంద జేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దుతున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి తంకర రాజయ్య విరాళం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల అభి వృద్ధి, విద్యా కార్యక్రమాల విస్తరణ మరియు విద్యార్థుల అవసరాల కోసం ఈ విరాళాన్ని వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో విద్యారంగానికి సహకరిస్తున్న తంకర రాజయ్య సేవలను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల తరపున తంకర రాజయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు

## - సర్పంచ్ ధర్మతేజ, మాజీ జెడ్పీటిసి సతీష్

**సూర్య-బీర్కూర్**



పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని సర్పంచ్ ధర్మతేజ, మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధం తి పురస్కరించుకొని నందమూరి అభిమానులు, రాజకీయ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ పేదల పెన్నిధి, కారణజన్ముడు తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు ప్రతి ఒక్కరూ అర్పించాలని తెలియజేశారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశమంతా చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని, రాజకీయ కురుక్షేత్రంలో ఓటమి ఎరుగని నాయకుడని తెలియజేశారు. రాష్ట్రంలో కనీవిని ఎరుగని పథకాలతో చరిత్రను మార్చిన మహనీయుడు అని, కిలో రెండు రూపా యల బియ్యం ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని అలాంటి నాయకుడిని తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరని రాబోవు రోజులలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కంచరి కృష్ణ, సాయిలు, యార్లగడ్డ రమణ, పోగు పాండు, కొర్రి కృష్ణ,బస్వరాజ్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలలో భాగస్వామ్యులు కావాలి

**సూర్య-నవీపేట్**



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలలో భాగస్వాములు కావాలని సిఐటియు, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ జిల్లా నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ చేపట్టిన జీపు జాత ప్రచారం నవీపేట్ కు చేరుకుంది. కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపై పాటల ద్వారా ప్రజలకు వివరిం చారు. బిజెపి ప్రభుత్వం రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కూలీలకు చేస్తున్న అన్యాయాలను వివరించి చైతన్య పరిచారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట రాములు మాట్లాడుతూ. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డిసెంబర్ 2025 శీతకాల సమావేశాలలో పార్లమెంటులో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుచేసి దాని స్థానంలో బివి రాంజీ పథకాన్ని తేవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. 2005లో యూపీఏ ప్రభుత్వం వామపక్ష బలం 64 మంది ఎంపీలు ఉండటం మూలంగా వారి సూచన మేరకు ఉత్పత్తి రంగమైన, వ్యవసాయ రంగం కుదేలవుతున్న తరుణంలో కూలీలకు పని దొరకడం లేదని మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం రూపంలో తీసుకురావడం జరిగిందని, దానివల్ల కూలీలకు పని దొరికేదని అలాంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ జిరాంజీ బిల్లును తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం వల్ల కార్మిక వర్గం 29 చట్టాలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ విద్యుత్ సవరణ బిల్లు తీసుకురావడానికి వ్యతిరేకించారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు రేపు జిల్లా కేంద్రంలో గల మార్కెట్ యార్డ్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లపు వెంకటేష్, నూర్జహాన్, నాయక్ వాడి శ్రీనివాస్, ఆంజనేయులు, దేవేందర్ సింగ్ , ఒడ్డెన్న, వసంత్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.